# ప్రత్యేక శిక్షణ కేంద్రం
## (అభ్యసన దీపిక)

# సాంఘిక శాస్త్రం

(ప్రాథమికోన్నత స్థాయి)



# ప్రత్యేక శిక్షణ కేంద్రం

# సాంఘిక శాస్త్రం

(ప్రాథమికోన్నత స్థాయి)

**రూపొందించినవారు**


1) **శ్రీ సుంకరి రాంబాబు,** స్కూల్ అసిస్టెంట్ (సోషల్)
జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, గరుడబిల్లి, విజయనగరం జిల్లా

2) **డా॥ మహేశ్వరరావు సురెడ్డి,** స్కూల్ అసిస్టెంట్ (సోషల్)
జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, రావికమతం, విశాఖపట్నం జిల్లా

3) **శ్రీ వై. రవి,** స్కూల్ అసిస్టెంట్ (సోషల్)
ఎం.పి.యు.పి. స్కూల్, కన్నేపల్లి, అనంతపురం జిల్లా

4) **శ్రీమతి వి.పి.కె.ఎల్. సుశీల ఇంకొల్లు,** స్కూల్ అసిస్టెంట్ (సోషల్)
జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, అడవుల దీవి, గుంటూరు జిల్లా

5) **శ్రీ వి.వి. విజయరామారావు,** స్కూల్ అసిస్టెంట్ (సోషల్)
ఎం.పి.యు.పి. స్కూల్, వెలగపూడి, ప్రకాశం జిల్లా

6) **శ్రీ దేవరకొండ శివశంకర్,** స్కూల్ అసిస్టెంట్ (సోషల్)
పి.వి.సి.ఎం. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, రుద్రపాక, కృష్ణా జిల్లా

7) **శ్రీ రవిశంకర్ గొల్లమందల,** ఎస్.జి.టి., ఎం.పి.పి. స్కూల్, ధర్మాపురం, కడప జిల్లా

8) **శ్రీ ఎస్. రాజశేఖర్ రెడ్డి,** ఎస్.జి.టి., ఎం.పి.పి. స్కూల్, వెల్లంపల్లి, ప్రకాశం జిల్లా


## సంపాదకులు

## ప్రధాన సలహాదారులు

## సమన్వయము & మార్గదర్శనం

# 7వ తరగతి

## సాంఘిక శాస్త్రం

# 1 వివిధ రకాల పటాలను అర్థం చేసుకోవడం

ఆశించిన ఫలితాలు ...

- వివిధ రకాలైన పటాలు, వాటి ఉపయోగాలను తెలుపుతారు.
- కాంటూరు రేఖలను గురించి చెప్పగలుగుతారు.

**వివిధ రకాల పటాలు**


- **రాజకీయ పటాలు** – గ్రామాలు, మండలాలు, జిల్లాలు, రాష్ట్రాలను చూపు పటాలు
- **భౌతిక పటాలు** – ఎత్తు పల్లాలను సూచిస్తాయి. కొండలు, పర్వతాలు, పీఠభూములు, మైదానాలను చూపు పటాలు

**కృత్యం - 1**

విద్యార్థులకు వివిధ మండలాలను చూపు జిల్లా పటాన్ని చూపి, తమ మండలాన్ని, పొరుగు మండలాలను గుర్తింపచేయాలి.


**కృత్యం - 2**

ప్రక్క పేజీలోని భారతదేశ భౌతిక పటమును చదివి పర్వతాలను, పీఠభూములను, మైదానాలను రాయండి.





## కృత్యం - 3

దిగువ చిత్రాల ఆధారంగా కృత్యాన్ని నిర్వహించాలి.



చిత్రం-1.5 "నింపూరు" గ్రామ చిత్రం




చిత్రం-1.6 నింపూరు గ్రామం - ఎత్తు

1. ధర్మాపురం గ్రామం ఎంత ఎత్తులో కలదు?
2. గుడి ఎంత ఎత్తులో కలదు?

## కృత్యం - 4

దిగువ చిత్రం ఆధారంగా కృత్యాన్ని నిర్వహించాలి.




చిత్రం-1.6 నింపూరు గ్రామం - ఎత్తు

1. 50 మీటర్లు ఎత్తులో గల గ్రామాలను చెప్పండి?
2. 100 మీటర్లు ఎత్తులో గల వాటిని చెప్పండి.

ఒకే ఎత్తులో గల ప్రదేశాలను కలుపుతూ గీసే రేఖలను "సమతుల రేఖలు" (కాంటూరు రేఖలు) అందురు.


# 2 వర్షం - నదులు

ఆశించిన ఫలితాలు ...

- జల చక్రంలో దశలను వివరిస్తారు.
- భాష్పీభవనం, ద్రవీభవనంల మధ్య తేడాను తెలుపుతారు.
- నదులు మానవునికి ఏ విధంగా తోడ్పడుతున్నాయో ప్రశంసిస్తారు.

## కృత్యం - 1

1. మీ ప్రాంతంలో పండే కొన్ని పంటలను చెప్పండి?
2. పంటలు పండించడానికి నీరు ఏ విధంగా వస్తుంది?




### జలచక్రం


సముద్రంలోని, ఇతర జలభాగాలలో నీరు ఆవిరై మేఘాలుగా ఏర్పడతాయి. చల్లని గాలి తగిలినప్పుడు మేఘాలలోని నీటి ఆవిరిగా మారి వర్షిస్తాయి. ఆ నీరు నదులుగా ప్రవహిస్తూ తిరిగి కొంత నీరు సముద్రములో కలుస్తుంది. ఇదే ప్రక్రియ నిరంతరం కొనసాగుతూ ఉంటుంది. దీనినే "జలచక్రం" అందురు.

### భాష్పీభవనం

నీరు ఆవిరి కావడాన్ని "భాష్పీభవనం" అందురు.

## కృత్యం - 2

ప్రక్క చిత్రంను పరిశీలించి ఎక్కువ నీరు వేటి నుండి ఆవిరౌతుందో రాయండి?



### అవపాతం

ద్రవీభవించిన నీరు, నీరు రూపంలో గాని (వర్షపాతం), మంచు రూపంలో గాని (హిమపాతం) భూమిని చేరడాన్ని "అవపాతం" అందురు.

### ఆంధ్రప్రదేశ్ - వర్షపాతం

భారతదేశానికి ప్రధానంగా నైరుతి ఋతుపవనాల మూలంగా వర్షం పడుతుంది. ఋతుపవనాలు అనగా సముద్రము మరియు భూభాగాల మధ్య ఋతువులను అనుసరించి వీచే పవనాలు. మన రాష్ట్రంలో నైరుతి ఋతుపవనాలు జూన్ నెల మొదట్లో ప్రవేశించి సెప్టెంబర్ వరకు వీస్తాయి. అక్టోబర్ తరువాత ఇవి దిశ మార్చుకుని ఈశాన్య దిశ నుండి వీస్తాయి. వీటినే ఈశాన్య ఋతుపవనాలు లేదా తిరోగమన ఋతుపవనాలు అందురు. ఇవి అక్టోబర్ నుండి డిసెంబర్ వరకు ఆంధ్రప్రదేశ్ తీర ప్రాంతంలో అధిక వర్షం తుఫానుల రూపంలో ఇస్తాయి.

**కృత్యం - 3**

1. అవపాతం అనగా నేమి?
2. ద్రవీభవనానికి, భాష్పీభవనానికి తేడాను రాయండి?
3. జలచక్రం అనగా నేమి?

**మీకు తెలుసా?**


భూమి ఉపరితలంలో 71% పైగా నీరు ఆవరించి ఉంది. కావున భూమిని "జలయుత గ్రహం" అందురు.

### నదులు

వర్షపు నీరు భూమిపై పల్లపు ప్రాంతాలలో ప్రవహిస్తూ నదిగా ఏర్పడుతుంది. నదులలో కలిసి సెలయేర్లు, చిన్న వాగులను "ఉపనదులు" అందురు. కృష్ణా, గోదావరి నదులు మన రాష్ట్రంలో ప్రవహించు ప్రధాన నదులు.

### డెల్టా

నదులు సముద్రంలో కలిసే ముందు త్రిభుజాకారంలో ఏర్పరచిన మైదానాన్ని "డెల్టా" అందురు.




## కృత్యం - 4

1. పై పటమును చదివి, ఆంధ్రప్రదేశ్‌లో ప్రవహించు నదులను రాయండి?

2. నదుల వలన ఉపయోగాలను రాయండి?

3. డెల్టా అనగా నేమి?

# 3 చెరువులు, భూగర్భ జలాలు

ఆశించిన ఫలితాలు ...


- చెరువులు వలన ఉపయోగాలను వివరిస్తారు.
- భూగర్భ జలాలను గురించి తెలుపుతారు.

**కృత్యం - 1**

1. మీ ప్రాంతంలోని చెరువుల పేర్లను చెప్పండి?
2. చెరువుల వలన ఉపయోగాలను రాయండి?

## చెరువులు

పూర్వం చెరువులను రాజులు, సైన్యాధ్యక్షులు, నాయకులు నిర్మించారు. కాకతీయ, విజయనగర రాజులు ఎక్కువగా చెరువులను నిర్మించారు.




## కనుమరుగవుతున్న చెరువులు


ఇటీవల కాలంలో చెరువులు నిర్లక్ష్యానికి గురవుతున్నాయి. పూడిక తీయడం, మరమత్తులు చేయడం వంటివి సక్రమంగా జరగడం లేదు. చెరువులను ఆక్రమించి ఇండ్లు, పరిశ్రమలు, పాఠశాలలు నిర్మించడం, పంటలు పండించడం చేస్తున్నారు. దీని వలన చెరువులు కనుమరుగవుతున్నాయి.

**కృత్యం - 2**

1. చెరువులు కనుమరుగవడానికి కారణాలను రాయండి?
2. చెరువులు కనుమరుగైతే పరిణామాలను ఊహించి రాయండి?

## భూగర్భజలం

భూమి లోపల మట్టిలో ఇంకి ఉన్న నీటిని "భూగర్భ జలం" అందురు. ఈ నీటిని బావులు, గొట్టపు బావుల ద్వారా మనం వెలికి తీసి ఉపయోగించుకుంటున్నాం. మన రాష్ట్రంలో భూమిలో చేరుతున్న నీటి కంటే ఎక్కువ నీరును వాడేస్తున్నాం. వీని వలన భూగర్భ జలాల స్థాయి తగ్గిపోతుంది.




**కృత్యం - 3**

1. భూగర్భ జలాల ఉపయోగాలను రాయండి?
2. భూగర్భ జలాలు తగ్గడానికి కారణాలను రాయండి?
3. భూగర్భ జలాలను పెంచడానికి సూచనలు చేయండి?

# 4 మహాసముద్రాలు - ఖండాలు

ఆశించిన ఫలితాలు ...

- మహాసముద్రాల చలనాలను, ఉపయోగాలను వివరిస్తారు.
- ఖండాలను ప్రపంచ పటంలో గుర్తిస్తారు.
- ద్వీపకల్పానికి, ద్వీపానికి తేడాను చెబుతారు.

## కృత్యం - 1




పై ప్రపంచ పటాన్ని చదివి దిగువ ప్రశ్నలకు సమాధానాలు రాయండి.

1. మహాసముద్రాలు ఎన్ని? అవి ఏవి?

2. ఖండాలు ఎన్ని? అవి ఏవి?

## సముద్ర చలనాలు

సముద్రాలలోని నీరు మూడు రకాలుగా కదులుతుంది. అవి: 1. తరంగాలు, 2. పోటుపాటులు, 3. ప్రవాహాలు

**1. తరంగాలు:**

సముద్ర ఉపరితల నీటి మట్టం యొక్క హెచ్చు తగ్గులను "తరంగాలు" అందురు.

**2. పోటుపాటులు:**

సముద్రములో ప్రతి దినము నీటి మట్టం లయబద్ధంగా పెరగడాన్ని, తగ్గడాన్ని "పోటుపాటులు" అందురు.

**3. ప్రవాహాలు:**

సముద్ర జలం ఒక ప్రాంతం నుండి మరొక ప్రాంతానికి ప్రవహించడాన్ని "ప్రవాహాలు" అందురు.

ఇవి రెండు రకాలు. 1. ఉష్ణ ప్రవాహాలు - ఇవి భూమధ్యరేఖ ప్రాంతం నుండి ధ్రువాలు వైపు వీస్తాయి.
2. శీతల ప్రవాహాలు - ఇవి ధృవ ప్రాంతం నుండి భూమధ్యరేఖ వైపు వీస్తాయి.

## ద్వీపం


నాలుగు వైపులా నీటితో చుట్టి వున్న ప్రాంతాన్ని "ద్వీపం" అందురు.

ఉదాహరణ - ఇంగ్లాండ్, శ్రీలంక

## ద్వీపకల్పం

మూడు వైపులా నీరు, ఒక వైపు భూభాగం గల ప్రాంతాన్ని "ద్వీపకల్పం" అందురు.

ఉదాహరణ - భారతదేశం




**కృత్యం - 2**

1. పై ప్రపంచ పటాన్ని చదివి, మీ అట్లాస్ సహాయంతో మరికొన్ని ద్వీపాలను, ద్వీపకల్పాలను రాయండి?
2. ప్రపంచ పటములో మహాసముద్రాలను, ఖండాలను గుర్తించండి.
3. దీపానికి, ద్వీపకల్పానికి మధ్య తేడాను రాయండి?
4. సముద్ర ప్రవాహాలు ఎన్ని? అవి ఏవి?
5. మహా సముద్రాల ఉపయోగాలను రాయండి?

# 5 పారిశ్రామిక విప్లవం - బాలకార్మిక వ్యవస్థ

ఆశించిన ఫలితాలు ...
- పారిశ్రామిక విప్లవం వలన సమాజంలో వచ్చిన మార్పులను వివరిస్తారు.
- బాల కార్మిక వ్యవస్థ సమాజంపై చూపు ప్రభావాన్ని తెలుపుతారు.

## కృత్యం - 1

1. ఇల్లు నిర్మాణంలో వాడే వస్తువులను కొన్నింటిని చెప్పండి?

2. మీ ఇంటిలో ఉపయోగించే కొన్ని వస్తువుల పేర్లు రాయండి?


3. పూర్వం బట్టలను ఎలా తయారు చేసేవారో కొన్ని వాక్యాలలో రాయండి?


4. ఇప్పుడు బట్టలు తయారీ విధానానికి, పూర్వం బట్టలు తయారీ విధానానికి తేడాలను చెప్పండి?

## పారిశ్రామిక విప్లవం

ఏదైనా సమాజంలో వచ్చిన ఆకస్మిక మార్పులను విప్లవం అందురు. పరిశ్రమలలో యంత్రాలను వాడకం వలన తక్కువ కాలంలో ఎక్కువ వస్తువులను ఉత్పత్తిలో వచ్చిన ఆకస్మిక మార్పులను "పారిశ్రామిక విప్లవం" అని పిలుస్తారు. ఇది మొదటిగా 18వ శతాబ్ధంలో ఇంగ్లాండ్‌లో వస్త్ర పరిశ్రమలో ప్రారంభమైంది.

నీటి ఆవిరికి భారీ బరువులను కదిలించే శక్తి ఉందని గుర్తించిన జేమ్స్ వాట్ మానవ, జంతు శక్తి అవసరం లేకుండా ఆవిరి శక్తితో నడిచే యంత్రాన్ని తయారు చేసారు. యంత్రాలు ఆవిరి శక్తితో పని చేస్తాయని తెలుసుకున్నాక అనేక రకాల యంత్రాలను నూలు వడకడానికి, నేతనేయడానికి, ఇనుప వస్తువుల తయారీకి, వాహనాలు, ఓడలు నడపడం వంటి పనులు కోసం తయారు చేసారు. దీనితో పరిశ్రమలలో యంత్రాలు ద్వారా తక్కువ కాలంలో ఎక్కువ ఉత్పత్తిని సాధించడం జరిగింది. ఈ విప్లవం వలన సమాజంలో పారిశ్రామికవేత్తలు, శ్రామికులు అనే రెండు వర్గాలు ఏర్పడ్డాయి.




**కృత్యం - 2**

1. పరిశ్రమలలో యంత్రాలు వాడకం వలన ఉత్పత్తిలో వచ్చిన మార్పులను రాయండి?

2. పారిశ్రామిక విప్లవం సమాజంలో తీసుకు వచ్చిన మార్పులను రాయండి?

## బాలకార్మిక వ్యవస్థ

14 సంవత్సరాల లోపు వయస్సు వారిని బాలలు అందురు. వీరు వివిధ రకాలైన పనులలో పాల్గొన్నట్లయితే వారిని "బాల కార్మికులు" అందురు. ఇలా బాల బాలికలు పనిలో పెట్టడం చట్టపరంగా నేరము, పారిశ్రామిక విప్లవం ప్రారంభమైన తొలి రోజులలో ఈ వ్యవస్థ ఎక్కువగా కనిపించేది.





## బాలకార్మిక వ్యవస్థ – సమాజంపై ప్రభావం

- పాఠశాల విద్యకు బాలబాలికలు దూరమవుతారు.
- ఆనందకరమైన బాల్యాన్ని కోల్పోతారు.
- నిరక్షరాస్యత పెరుగుతుంది.

### కృత్యం – 3

1. బాలకార్మిక వ్యవస్థ వలన సమాజంపై పడే ప్రభావాన్ని రాయండి?

2. బాలకార్మిక వ్యవస్థ ఏర్పడడానికి కారణాలను రాయండి?

3. బాలకార్మిక వ్యవస్థ నిర్మూలనకు తగు సూచనలు చేయండి?

# 6 ఆంధ్రను పాలించిన రాజులు

ఆశించిన ఫలితాలు ...

- శాతవాహనులు, ఇక్ష్వాకులు, తూర్పు చాళుక్యులు, కాకతీయులు, విజయనగరం రాజులు గురించి తెలుపుతారు.
- ఆంధ్రను పాలించిన గొప్ప రాజులను ప్రశంసిస్తారు.

## కృత్యం - 1

1. మీకు తెలిసిన రాజుల పేర్లు చెప్పండి?

2. రాజుల పాలన గురించి మీకు తెలిసిన కొన్ని వాక్యాలను రాయండి.

### శాతవాహనులు

శాతవాహనులు ఆంధ్రా ప్రాంతాన్ని పాలించిన మొదటి రాజవంశము. వీరు ఒకటవ శతాబ్దానికి పూర్వం కృష్ణా జిల్లా "శ్రీకాకుళం" రాజధానిగా చేసుకొని ఆంధ్రా ప్రాంతాన్ని పాలించారు. తరువాత కాలములో రాజధానిని "ధరణి కోట"కు మార్చారు. అదే నేడు ఆంధ్రప్రదేశ్ రాజధాని "అమరావతి" గా పిలువబడుతున్నది. వీరి వంశ మూలపురుషుడు శ్రీముఖుడు. వీరిలో గొప్పరాజు గౌతమీపుత్ర శాతకర్ణి.



గౌతమీపుత్ర శాతకర్ణి

### ఇక్ష్వాకులు

శాతవాహనులు తరువాత ఆంధ్ర ప్రాంతాన్ని ఇక్ష్వాకులు పరిపాలించారు. వీరి రాజధాని "విజయపురి" (ప్రస్తుత నాగార్జున కొండ). ఈ వంశంలో ముఖ్య రాజులు శ్రీశాంతమూలుడు, వీరపురుషదత్తుడు. వీరి పాలనా కాలంలో ఉండవల్లి గుహలు మరియు నాగార్జున కొంత ప్రముఖ బౌద్ధ పర్యాటక కేంద్రాలుగా విలసిల్లాయి.




## తూర్పు చాళుక్యులు




తూర్పు చాళుక్యులు "వేంగి" (ప్రస్తుతం ఏలూరు)ను రాజధానిగా చేసుకుని ఆంధ్రా ప్రాంతాన్ని పరిపాలించారు. తరువాత కాలంలో రాజధానిని "రాజమహేంద్రవరానికి మార్చారు. వీరిలో ముఖ్య రాజు రాజరాజ నరేంద్రుడు. ఇతను ఆస్థానంలోని ముఖ్య కవి నన్నయ్య "మహాభారతం"లో కొంత భాగాన్ని తెలుగులోకి అనువదించారు.

## కాకతీయులు

కాకతీయులు పూర్వపు ఆంధ్రప్రదేశ్‌లోని మూడు ప్రాంతాలను (ఆంధ్ర, తెలంగాణ, రాయలసీమ) "ఓరుగల్లు" (ప్రస్తుత వరంగల్) ను రాజధానిగా చేసుకొని పరిపాలించారు. వీరిలో గణపతి దేవుడు, రుద్రమదేవి ముఖ్య రాజులు. వీరి కాలంలో మోటుపల్లి గొప్ప ఓడరేవుగా ప్రసిద్ధి చెందినది. కాకతీయ తోరణం, వేయిస్తంభాల గుడి, రామప్ప దేవాలయం వీరి కాలంలో నిర్మించిన ప్రముఖ కట్టడాలు.


కాకతీయ తోరణం


రుద్రమ దేవి


రామప్ప దేవాలయం


వేయిస్తంభాల గుడి

## విజయనగరం రాజులు

వీరు ఆంధ్రా ప్రాంతాన్ని "విజయనగరం" (ప్రస్తుతం కర్ణాటకలో కలదు) ను రాజధానిగా చేసుకుని పరిపాలించారు. వీరిలో గొప్ప రాజు శ్రీకృష్ణదేవరాయలు. ఇతను తెలుగు భాషాభివృద్ధికి విశేష కృషి చేసారు. ఈయన "దేశ భాషలందు తెలుసు లెస్స" అని చెబుతూ "ఆముక్త మాల్యద" అనే గ్రంధాన్ని తెలుగులో స్వయంగా రాసారు. కనుక ఇతను "ఆంధ్రభోజుడు"గా పేరుగాంచారు.




శ్రీకృష్ణదేవరాయలు

### కృత్యం - 2

1. ఆంధ్రాను పాలించిన రాజవంశాలు, వారి రాజధానులతో పట్టికను తయారు చేయండి?

2. శ్రీకృష్ణదేవరాయలు తెలుగు భాషకు చేసిన సేవను ప్రశంసిస్తూ రాయండి?

3. కాకతీయులు శిల్ప కళారంగానికి చేసిన సేవను రాయండి?

# 7 మొఘల్ సామ్రాజ్యం

ఆశించిన ఫలితాలు ...

- మొఘల్ పరిపాలన విధానాన్ని వివరిస్తారు.
- శిల్పకళను మొఘల్ రాజులు చేసిన సేవను ప్రశంసిస్తారు.


బాబర్ మొదటి పానిపట్టు యుద్ధంలో ఢిల్లీ సుల్తానులలో చివరి రాజైన ఇబ్రహీంలోడిని ఓడించి మొఘలు సామ్రాజ్యాన్ని స్థాపించెను. మొగలు చక్రవర్తులలో అక్బర్, జహంగీర్, షాజహాన్, ఔరంగజేబులు ప్రముఖులు.



అక్బర్

## అక్బర్ :

వాయువ్యాన ఆఫ్ఘనిస్తాన్ మొదలుకొని దక్షిణాన బీహార్ వరకు అక్బర్ తన రాజ్యాన్ని విస్తరించాడు. అక్బర్ రాజపుత్ర స్త్రీలను వివాహమాడి, వారి నుండి వైరం లేకుండా చూసుకున్నాడు. ఈయన తన సామ్రాజ్య పటిష్టత కొరకు మునసబుదారీ విధానాన్ని అవలంభించాడు.




పటం-1 : 1605లో అక్బర్ పాలించిన ప్రాంతం

1. ముందు పేజీలోని పటాన్ని చదివి, అక్బర్ పాలించిన ప్రాంతాల పేర్లను రాయండి?

**మీకు తెలుసా?**

మున్సబ్ అనేది ఒక హోదా మున్సబ్‌లు తమ ఆధీనంలో కొంత సైన్యాన్ని సిద్ధంగా ఉంచుకుంటారు. రాజుకు అవసరమైనప్పుడు మున్సబ్ తన సైన్యాన్ని పంపడం జరుగుతుంది.

### జహంగీర్

జహంగీర్ యమునానది ఒడ్డున గల ఆగ్రా కోటలో న్యాయ గంటను ఏర్పాటు చేశాడు. పరిపాలనను తన భార్య నూర్జహాన్ చేతిలో పెట్టాడు. భారతదేశంలో ఇంగ్లీషు వారిని వ్యాపారానికి జహంగీర్ అనుమతించాడు.


జహంగీర్


షాజహాన్

### షాజహాన్

షాజహాన్ తనకు వారసత్వంగా వచ్చిన సామ్రాజ్యాన్ని కాపాడుకోగలిగాడు. ప్రభుత్వ ఆర్థిక వనరులను పెంచాడు. న్యాయబుద్ధి గల పాలకుడు. అనేక కట్టడాలను కట్టించాడు.

### ఔరంగజేబు

ఔరంగజేబు మతాభిమాని. సిక్కుల మతగురువు తేజ్ బహదూర్‌ను చంపించాడు. జాటులు, సత్నామిలు, సిక్కులు, రాజపుత్రులు ఎదురు తిరిగారు. మొగలు సామ్రాజ్య పతనంనకు కారకుడయ్యాడు.


ఔరంగజేబు

**మతం :** మొగలులు సున్ని మతస్తులు. అక్బర్ చక్రవర్తి పరమత సహనాన్ని పాటించారు. ఫతేపూర్ సిక్రిలో అన్ని మతాలవారి కొరకు ఇబాదత్ ఖానా అనే ప్రార్థనా మందిరాన్ని అక్బర్ కట్టించాడు.

**మీకు తెలుసా?** ఇతర మతస్తుల పట్ల ప్రేమాభిమానాలను కలిగి ఉండటాన్ని "మత సహనం".

## సామాజిక పరిస్థితులు

కుల వ్యవస్థ బాగా విస్తరించింది. సహపంక్తి భోజనాలు, కులాంతర వివాహాలు నిషేదించారు. 'సతీ' సహగమనం లాంటి దురాచారాలు సమాజంలో ఉండేవి.

**మీకు తెలుసా?** సతీసహగమనము అనగా భర్త మరణించినపుడు చితిమంటలలో దూకి భార్య కూడా దహనం కావడం.


## కళలు - కట్టడాలు

మొగలు కట్టడాలలో ఇస్లాం మతస్తుల వాస్తు, హిందువుల శిల్పకళల సమ్మేళనము కనిపిస్తుంది. అక్బర్ ఫతేపూర్ సిక్రి, ఇబాదత్ ఖానా, పంచమహల్, రాణిజోద్‌బాయి భవనం, ఆగ్రాకోట అన్నియు వివిధ పద్ధతులలో కట్టబడ్డాయి.

మొగలు కట్టడాలలో గుండ్రటి డోములు, స్థంబాలు, కట్టడం ముందు ఖాళీ స్థలాలు ప్రత్యేకతలు.

**మీకు తెలుసా?**

ఆగ్రా కోట నిర్మాణంలో రాళ్ళను పగులగొట్టడానికి 2000 మంది, సిమెంట్ మరియు ఇసుక కలపడానికి 2000 మంది, కోట కట్టడానికి 8000 మంది పని చేసారు.




గుండ్రటి డోము నమూనా

షాజహాన్ తన భార్య ముంతాజ్ బేగం జ్ఞాపకార్థం యమునా నది ఒడ్డున కట్టిన తాజ్‌మహల్ ప్రపంచ వింతలలో ఒకటి. యమునా నదికి ఇరువైపుల రాజకుటుంబీకులు నివసించారు.

షాజహాన్ కట్టడాల్లో ఎర్రకోట, జమా మసీదు, మోతి మసీదు ముఖ్యమైనవి.



తాజ్‌మహల్



ఎర్రకోట

## స్పందన పత్రం:

**1. సరియైన జవాబు గుర్తించి బ్రాకెట్లో వ్రాయండి.**

1. హుమాయున్ కుమారుడు ( )
   ఎ) షాజహాన్ బి) జహంగీర్ సి) ఔరంగజేబు డి) అక్బర్
2. అక్బర్ నిర్మించిన కట్టడం ( )
   ఎ) తాజ్‌మహల్ బి) పంచమహల్ సి) ఎర్రకోట డి) జామా మసీదు
3. తాజ్‌మహల్ ఏ నది ఒడ్డున నిర్మించబడినది. ( )
   ఎ) గంగా బి) గోదావరి సి) యమున డి) బ్రహ్మపుత్ర
4. మొగల్ సామ్రాజ్య పతనానికి కారకుడు ( )
   ఎ) అక్బర్ బి) ఔరంగజేబు సి) బాబరు డి) షాజహాన్

**2. కింది పట్టికలో మొగల్ చక్రవర్తులు నిర్మించిన కట్టడాలు, అవి ఉన్న నగరాల పేర్లు రాయండి.**

| వ.సం. | కట్టడాలు | నగరాలు |
|---|---|---|
| | | |
| | | |
| | | |
| | | |
| | | |
| | | |

**3. మొగల్ చక్రవర్తులు నిర్మించిన కట్టడాల చిత్రాలు సేకరించి ఆల్బమ్ తయారు చేయండి.**

# 8 భారతదేశంలో బ్రిటీష్ సామ్రాజ్య స్థాపన

ఆశించిన ఫలితాలు ...
- భారతదేశంలో బ్రిటీష్ సామ్రాజ్య స్థాపన జరిగిన విధానాన్ని వివరిస్తారు.
- భారత దేశముపై బ్రిటీష్ పాలనా ప్రభావాన్ని వివరిస్తారు.

పోర్చుగీసు నావికుడైన వాస్కోడిగామా క్రీ.శ. 1498లో భారతదేశానికి సముద్ర మార్గాన్ని కనుగొన్నాడు. పోర్చుగీసు, డచ్, ఫ్రెంచి వారితో పాటు క్రీ.శ.1600 సంవత్సరంలో బ్రిటన్‌కు చెందిన తూర్పు ఇండియా కంపెనీ భారతదేశంలో వ్యాపారాన్ని మొదలుపెట్టింది. ఈ యూరోపియన్ వ్యాపార కంపెనీలు భారతదేశంలో తయారయ్యే నాణ్యమైన పత్తి, సిల్క్, కాగితం, లవంగాలు, మిరియాలు, యాలకులు, అల్లం, దాల్చిన చెక్కలను తక్కువ ధరకు కొని తమ దేశాల్లో అమ్మడం ద్వారా అధిక లాభాలు పొందేవారు. భారతదేశంలో వ్యాపారాన్ని తమ చేజిక్కించుకోవడానికి ఫ్రెంచి, బ్రిటీష్ వ్యాపార కంపెనీలు అనేక సంవత్సరాలు ఒకరితో మరొకరు పోరాడారు.

వాస్కోడిగామా భారతదేశానికి సముద్ర మార్గాన్ని కనుగొనడం ఎలాంటి పరిస్థితులకు దారి తీసింది? చర్చించి రాయండి.

___


___

___



వాస్కోడిగామా

భారతదేశంలో యూరోపియన్ వ్యాపారులు సైన్యాన్ని నిర్వహించుకోవడానికి, కోటలు కట్టుకోవడానికి మొగల్ చక్రవర్తులు, స్థానిక రాజులు, నవాబులు అనుమతించడం ద్వారా వారు తమకు ప్రమాదకరంగా మారడాన్ని ఆలస్యంగా గుర్తించారు. మొగలు సామ్రాజ్యం చిన్న చిన్న రాజ్యాలుగా ముక్కలవగానే యూరోపియన్ కంపెనీల వారు తమ అధికారాన్ని చెలాయించడం మొదలు పెట్టారు.



లండన్‌లోని ఈస్టిండియా కంపెనీ ప్రధాన కార్యాలయం

**యూరోపియన్ వ్యాపారులను భారతదేశంతో వ్యాపారం నిమిత్తం ఆనాటి రాజులు అనుమతించడానికి గల కారణాలు తెల్పండి?**

_______________________________________________

_______________________________________________

_______________________________________________

**ఆంగ్లేయుల పాలన – అమలు :**

భారతదేశాన్ని పూర్తిగా, స్వేచ్ఛగా తమ వ్యాపారానికి వాడుకోవాలంటే తామే పాలకులం కావాలనే భావన ఆంగ్లేయులలో ప్రారంభమైంది. దీనితో వారు క్రమంగా రాజులను, నవాబులను తొలగించి తామే పాలించడం మొదలు పెట్టారు.

క్రీ.శ. 1757 సంవత్సరంలో ప్లాసీ యుద్ధంలో ఆంగ్లేయులు బెంగాల్ నవాబు సిరాజుద్దౌలను ఓడించి, బెంగాల్‌లో తమ పాలనను ప్రారంభించారు. దాని తరువాత ఆంగ్లేయులు అనేక చిన్న, పెద్ద రాజ్యాలను ఆక్రమించడం ప్రారంభించారు. బ్రిటీష్‌వారి కుట్రలు, కుతంత్రాలను గమనించిన చాలా మంది రాజులు, నవాబులు వారికి వ్యతిరేకంగా పోరాడారు. చాలా ప్రాంతాలలో రాజులు, నవాబులు పాలిస్తున్నప్పటికీ వారు బ్రిటీష్ వారి సార్వభౌమత్వం కిందనే పని చేయసాగారు.



**బెంగాల్ పాలకుడిగా రాబర్ట్ క్లైవ్‌కు మొగలు చక్రవర్తి షా ఆలం హక్కు కల్పిస్తున్న దృశ్యం**

**బ్రిటీష్ వారి సార్వభౌమత్వం కింద చాలా ప్రాంతాలలో రాజులు, నవాబులు పని చేయడానికి కారణాలను చర్చించి రాయండి.**

______________________________

______________________________

______________________________

బ్రిటీష్‌వారు తమ పాలన ద్వారా భారత ప్రజల నుండి నిరంతరం వ్యతిరేకతను ఎదుర్కొన్నారు. అధిక పన్నులు వేయడం, నిర్దాక్షిణ్యంగా పన్నులు వసూలు చేయడం వల్ల పన్నులు చెల్లించకపోతే భూములు పోతాయేమోనని భయపడిన రైతులు, భూయజమానులు బ్రిటీష్‌వారిపై తిరుగుబాట్లు చేసారు. ఆంగ్లేయుల చట్టాల వల్ల అడవిపై తమ హక్కును కోల్పోతున్న గిరిజనులు, రాజ కుటుంబాలు ఆంగ్లేయులను వ్యతిరేకించారు.

ఆంగ్లేయులు తమను క్రైస్తవులుగా మార్చుతారని హిందువులు, ముస్లింలు భయపడ్డారు. 1857వ సంవత్సరంలో మీరట్ నందు బ్రిటీష్ సైన్యంలో పనిచేస్తున్న భారతీయ సిపాయిలు బ్రిటీష్‌వారిపై తిరుగుబాటు చేసారు. వీరిని రాజ కుటుంబాలు, రైతులు, గిరిజనులు, భూయజమానులు, చేతి వృత్తులవారు కలిసారు. వారు మొఘల్ చక్రవర్తి బహదూర్‌షా జాఫర్‌ను చక్రవర్తిగా ప్రకటించారు.

**బ్రిటీష్ వారు ఎవరి నుండి ఎందు కొరకు వ్యతిరేకతను ఎదుర్కొన్నారు?**

______________________________

______________________________

______________________________

1857 తిరుగుబాటును అణచడానికి ఆంగ్లేయులకు సంవత్సర కాలానికి పైగా పట్టింది. ఈ కాలంలో వారి విధానాలను చాలా వరకు మార్చుకున్నారు. కొత్త విధానాలను అవలంభించారు. 1858లో విక్టోరియారాణి భారతదేశాన్ని భారతీయరాజులే పాలిస్తారని ప్రకటించింది. దీనితో ఆంగ్లేయులు తమను అధికారం నుండి తొలిగిస్తారనే భయం లేకుండా భారతీయ పాలకులు తమ పాలన కొనసాగించారు.

1. భారతదేశముపై బ్రిటీష్ పాలనా ప్రభావాన్ని వివరించండి?

# 9 రాష్ట్ర శాసనసభ – చట్టాలు తయారీ

ఆశించిన ఫలితాలు ...
- రాష్ట్ర శాసనసభ నిర్మాణాన్ని వివరిస్తారు.
- చట్టాలు తయారీ విధానాన్ని తెలుపుతారు.

భారతదేశాన్ని ఎవరు పరిపాలించాలి, ఎలా పరిపాలించాలో తెలియజేయు నియమ నిబంధనలను "భారత రాజ్యాంగం" అందురు. భారత రాజ్యాంగం ప్రకారం దేశం మొత్తానికి వర్తించే నియమ నిబంధనలను రూపొందిస్తారు. వీటినే "చట్టాలు" (శాసనాలు) అందురు. వీటిని కేంద్ర స్థాయిలో పార్లమెంట్, రాష్ట్ర స్థాయిలో రాష్ట్ర శాసనసభ చేస్తాయి. రాబోయే తరగతిలో పార్లమెంట్ గురించి నేర్చుకుందాం. ఈ పాఠ్యాంశంలో రాష్ట్ర శాసనసభ, చట్టాల తయారీ గురించి తెలుసుకుందాం.

## రాష్ట్ర శాసనసభ

గవర్నర్, విధాన సభ మరియు విధాన మండలిని కలిపి "రాష్ట్ర శాసన సభ" అందురు.

**రాష్ట్ర శాసన సభ**

| గవర్నర్ | విధాన సభ (దిగువ సభ) | విధాన మండలి (ఎగువ సభ) |
|---|---|---|
| గవర్నర్‌ను భారత రాష్ట్రపతి నియమిస్తారు. గవర్నర్‌గా నియమించబడాలంటే కనీస వయస్సు 35 సంవత్సరాలు. గవర్నర్ పదవి కాలం 5 సంవత్సరాలు. కానీ భారత రాష్ట్రపతి ఎప్పుడైనా తొలగించవచ్చు. | విధాన సభ సభ్యుల సంఖ్య ఆ రాష్ట్ర జనాభాపై ఆధారపడి ఉంటుంది. ప్రస్తుతం మన రాష్ట్ర విధాన సభ సభ్యుల సంఖ్య 175. వీరిని ప్రజలు ప్రత్యక్షంగా ఎన్నుకుంటారు. పోటీ చేయడానికి కనీస వయస్సు 25 సంవత్సరాలు. వీరి పదవి కాలం 5 సంవత్సరాలు. విధాన మండలి కంటే విధాన సభకు ఎక్కువ అధికారాలు ఉంటాయి. | విధాన మండలి సభ్యుల సంఖ్య ఆ రాష్ట్ర విధానసభ సభ్యులపై ఆధారపడి ఉంటుంది. ప్రస్తుతం మన రాష్ట్ర విధానమండలి సభ్యుల సంఖ్య 90. వీరిని వివిధ వర్గాలువారు అనగా విధానసభ సభ్యులు, స్థానిక సంస్థల ప్రతినిధులు, ఉపాధ్యాయులు ఎన్నుకుంటారు. పోటీ చేయడానికి కనీస వయస్సు 30 సం॥లు. వీరి పదవి కాలం 6 సం॥లు. |

## కృత్యం - 1

ముందు పేజీలోని చార్టు ఆధారంగా దిగువ పట్టికను పూరించండి.

| | గవర్నర్ | విధాన సభ సభ్యులు (MLA) | విధాన మండలి సభ్యులు (MLC) |
|---|---|---|---|
| పదవి కాలం | | | |
| కనీస వయస్సు | | | |
| ఎన్నిక | | | |

## చట్టాల తయారీ (రాష్ట్ర స్థాయిలో)

చట్టము తయారీ కొరకు ముందుగా రూపొందించిన ముసాయిదాను బిల్లు అందురు. ఏ బిల్లునైనా రాష్ట్ర శాసనసభలోని రెండు సభలు (విధాన సభ, విధాన మండలి) ఆమోదించిన తరువాత, ఆ బిల్లును ఆ రాష్ట్ర గవర్నర్ ఆమోదిస్తే బిల్లు చట్టముగా మారి, అందులోని నియమాలు అమలులోకి వస్తాయి. వాటిని ఉల్లంఘించినవారు చట్టపరంగా శిక్షించబడతారు.

## కృత్యం - 2

1. విధాన మండలి కంటే, విధాన సభకు ఎక్కువ అధికారాలు ఇవ్వబడ్డాయి. ఎందుకు?

2. రాష్ట్ర స్థాయిలో చట్టాల తయారీ విధానాన్ని రాయండి?

3. మీ ప్రాంత విధాన సభ సభ్యుని పేరు రాయండి?

# 10 కుల వివక్ష - సమత్వానికై పోరాటం

ఆశించిన ఫలితాలు ...
- కుల వివక్షత సమాజంపై చూపు ప్రభావాన్ని అవగాహన చేసుకొని, దాని నిర్మూలనకు కృషి చేస్తారు.
- సంఘ సంస్కర్తల కృషిని ప్రశంసిస్తారు.

కుల వ్యవస్థ మన సమాజంలో అనేక అసమానతలను, వివక్షను పెంచింది. కుల వివక్ష రూపుమాపడం ప్రభుత్వాల ప్రధాన ఆశయాల్లో ఒకటి. కుల వ్యవస్థ కొన్ని వర్గాల ప్రజల మధ్య బంధాలను సృష్టిస్తే మరికొన్ని వర్గాల వారిని వేరు చేస్తుంది.

ప్రజలు తమ జీవనాధారం కోసం బోధన, వడ్రంగం, కుండల తయారీ, నేతపని, చేపలు పట్టడం, వ్యవసాయం చేయడం, బట్టలు ఉతకడం, జుట్టు కత్తిరించడం, శుభ్రం చేయడం, చెత్త తీసివేయడం వంటి పనులు చేస్తున్నారు. ఈ పనులను బట్టి వారిని ఉన్నత కులాలుగా, తక్కువ కులాలుగా చూస్తున్నారు.

**సమాజంలో వివిధ రకాల వృత్తుల వారి అవసరం ఎందుకు?**

______________________________

______________________________

______________________________

ఒకప్పుడు కుల వ్యవస్థ ఉండేది కాదు. వేదకాలంలో కుల వ్యవస్థ ఏర్పడి బ్రాహ్మణ, క్షత్రియ, వైశ్య, శూద్ర అనే నాలుగు వర్ణాలు ఏర్పడ్డాయి.



డా.బి.ఆర్.అంబేద్కర్

పుట్టుక లేదా వృత్తితో సంబంధం లేకుండా అందరూ మంచి పనులు చేయవచ్చని, మోక్షాన్ని సాధించవచ్చని బుద్ధుడు, మహావీరుడు, కబీరు, వేమన బోధించారు.

మీ ప్రాంతంలో ప్రజల వృత్తులకు వారి కులానికి గల సంబంధాన్ని చర్చించండి. రాయండి.

అనేక మంది సంఘ సంస్కర్తలు స్వేచ్ఛ, సమానత్వం, సోదరభావం, వ్యక్తి గౌరవం, ఆర్థిక న్యాయం ఆధారంగా ఒక కొత్త

సమాజాన్ని రూపొందించడానికి ప్రయత్నం చేసారు. వీరు భారతీయులందరినీ సమానంగా చూడడానికి రాజ్యాంగంలో లక్ష్యాలు పొందుపరిచారు. ఈ సమానత్వభావన భారతీయులందరినీ కలిపి ఉంచుతుంది. ప్రతి ఒక్కరు సమానహక్కులను, అవకాశాలను కలిగి ఉండాలని, అంటరానితనం ఒక నేరమని ప్రజలు ఇష్టమైన పని చేయడానికి స్వేచ్ఛ కలిగి ఉన్నారని భారత రాజ్యాంగం చెబుతుంది.

**సమానత్వ భావన గురించి రాజ్యాంగం ఏం చెబుతుంది?**

సమానత్వం సాధించడానికి ప్రభుత్వం చట్టాలు చేసి అమలుపరచడంతో పాటు అణగారిన వర్గాల వారి అభ్యున్నతికి కృషి చేస్తుంది. రిజర్వేషన్లు కూడా సమానత్వ సాధన కొరకే అమలు చేస్తున్నారు.

**సమానత్వం కొరకు అణగారిన వర్గాల వారి అభివృద్ధికి ప్రభుత్వం ఏ విధంగా కృషి చేస్తుంది? కొన్ని ఉదాహరణలు తెలపండి.**

సమానత్వం సాధించడానికి ప్రభుత్వం చట్టాలు చేసి అమలుపరచడంతో పాటు అణగారిన వర్గాల వారి అభ్యున్నతి కృషి చేస్తుంది. రిజర్వేషన్లు కూడా సమానత్వ సాధన కొరకే అమలు చేస్తున్నారు.

**స్పందన పత్రం :**

**1. వేదకాలంలో కుల వ్యవస్థలో ఏర్పడిన నాలుగు వర్ణాలు ఏవి?**

2. కుల వ్యవస్థ ప్రభావం మన సమాజంపై ఎలా ఉంది?

3. బుద్ధుడు, మహావీరుడు, కబీరు, వేమన ఏమని బోధించారు?

4. మీకు తెలిసిన సంఘ సంస్కర్తలు వారి కృషిని గురించి కింది పట్టికలో రాయండి.

| క్ర.సం. | సంఘ సంస్కర్త పేరు | వారు చేసిన కృషి |
|---|---|---|
| | | |
| | | |
| | | |
| | | |
| | | |
| | | |

5. ప్రముఖ సంఘ సంస్కర్తల చిత్రాలను సేకరించి ఆల్బమ్‌గా తయారు చేయండి.

# 11 జానపదులు - మతం

ఆశించిన ఫలితాలు ...

➪ సమాజంలో జానపదులు, మతాల ప్రభావాన్ని వివరిస్తారు.

## కృత్యం - 1

➠ మీ ప్రాంతంలో జరుగు జాతరల పేర్లను చెప్పండి?

మీరు ఎప్పుడైనా జాతరలకు వెళ్ళారా? ఆ జాతర ఏ దేవుడు / దేవత పేరు మీద జరుగుతుంది? ఆ జాతరలో మీరు గమనించిన పూజా విధానాలకు, దేవాలయాలలోని పూజా విధానాలకు ఏ తేడాలు ఉన్నాయి? చర్చించండి.


విజయనగరం పైడితల్లమ్మ జాతర

మన దేశంలో చాలా మంది ప్రజలు, చర్చిలు, మసీదులలో ప్రార్థనలు చేస్తారు. మరొక ప్రక్క గ్రామదేవతలను కూడా పూజిస్తారు. గ్రామదేవతలు ఎందరో ఉన్నారు. వారిలో కొందరు కొన్ని ప్రత్యేక కులాలకు, గ్రామాలకు, కుటుంబాలకు చెందినవారు.

**మీ ప్రాంతంలో పూజించే వివిధ గ్రామదేవతల గురించి, పూజా విధానం గురించి చర్చించండి.**

**సాంప్రదాయాలు - ప్రాచీనత :**


విజయనగరం శంబర పోలమ్మ

గ్రామ దేవతలను ప్రాచీన కాలంలో కూడా పూజించేవారని అనేక చారిత్రక గ్రంథాల ద్వారా కూడా తెలుస్తుంది. కులం, మతం, ఆర్థిక స్థితితో నిమిత్తం లేకుండా ఈ దేవతలను ప్రజలు పూజిస్తారు. ముస్లిం రైతులు కూడా జానపద దేవతల పూజలో పాల్గొంటారు. అలాగే అన్ని మతాల ప్రజలు దర్గాలకు వెళ్ళి సన్యాసుల ఆశీర్వాదం తీసుకుంటారు.

**గ్రామ దేవతలను పూజించే విధానంలో మీరు ఎలాంటి మార్పులను చూస్తున్నారు?**




భారతదేశంలో వివిధ రకాల ప్రజలు, వారి మతాల మధ్య నిరంతర సంబంధాలు ఉండేవి. ఫలితంగా వివిధ సాంప్రదాయాల కలయిక జరిగింది.

స్పందన పత్రం :

1. భారతదేశంలో ఏయే మతాలున్నాయి?

2. మీ ప్రాంతంలోని జానపద దేవతలు, దేవుళ్ళ పేర్లు తెలపండి.

3. అన్ని మతాలలో కనిపించే సాధారణ అంశాలను తెలపండి.

4. మీ ప్రాంతంలోని ఏదైనా ఒక జాతర గురించి సమాచారాన్ని పెద్దవాళ్ళను అడిగి సేకరించండి. ఒక నివేదిక తయారు చేయండి.

# నీవు నేర్చుకున్నది తెలుసుకో

**1. ఈ క్రింది ప్రశ్నలకు సరైన జవాబును ఎదురుగా నున్న బ్రాకెట్ నందు రాయండి.**

1. నీరు ఆవిరి కావడాన్ని ఏమంటారు? ( )
   ఎ) భాష్పీభవనం బి) ద్రవీభవినం సి) అవపాతం డి) పైవన్నియు
2. నాలుగు వైపులా నీటితో చుట్టివున్న ప్రాంతాన్ని ఏమందురు? ( )
   ఎ) ద్వీపకల్పం బి) ద్వీపం సి) ఖండం డి) ఏదీ కాదు
3. ఆంధ్రప్రదేశ్ రాజధాని? ( )
   ఎ) హైదరాబాద్ బి) అమరావతి సి) విజయవాడ డి) విశాఖపట్నం
4. తాజ్‌మహల్‌ను నిర్మించినది. ( )
   ఎ) షాజహాన్ బి) అక్బర్ సి) బాబర్ డి) ఔరంగజేబు
5. గవర్నర్‌ను ఎవరు నియమిస్తారు? ( )
   ఎ) ముఖ్యమంత్రి బి) ప్రధానమంత్రి సి) రాష్ట్రపతి డి) ప్రజలు

**2. ఈ క్రింది ఖాళీలను పూరించండి.**

6. భారతదేశానికి సముద్ర మార్గాన్ని కనుగొన్నది ______________________
7. విధాన సభ సభ్యుల పదవీ కాలం ______________________
8. ఆంధ్ర ప్రాంతాన్ని పాలించిన మొదటి రాజవంశం ______________________
9. ఆవిరి యంత్రాన్ని రూపొందించినది ______________________
10. భారతదేశానికి ఎక్కువ వర్షపాతాన్ని ఇచ్చు ఋతుపవనాలు ______________________

**3. ఈ క్రింది వాక్యాలలో తప్పు / ఒప్పులను గుర్తించండి.**

11. భూమి జలయుత గ్రహము అంటారు. ( )
12. ఒకే ఎత్తులో వున్న ప్రదేశాలను కలుపుతూ గీసేరేఖలను కాంటూరు రేఖలు అందురు. ( )
13. భారతదేశాన్ని ఎవరు పాలించాలో భారత రాజ్యాంగం తెలుపుతుంది. ( )
14. కుల వ్యవస్థ వలన సమాజంలో అసమానతలు వుండవు. ( )
15. ప్రాచీన కాలంలో కూడా గ్రామ దేవతలను పూజించేవారు. ( )

**4. ఈ క్రింది వానిని జతపరుచుము.**

| | | | |
|---|---|---|---|
| 16. | భారత రాజ్యాంగం | (   ) | ఎ) నన్నయ |
| 17. | తరంగాలు | (   ) | బి) సముద్రా చలనాలు |
| 18. | దేశభాష లందు తెలుగు లెస్స | (   ) | సి) క్రీ.శ. 1757 |
| 19. | ప్లాసీ యుద్ధం | (   ) | డి) డా. బి.ఆర్. అంబేద్కర్ |
| 20. | మహాభారతం | (   ) | ఇ) శ్రీకృష్ణ దేవరాయలు |

**5. ఈ క్రింది వానిని భారతదేశ పటములో గుర్తించండి.**

1. ఆరావళి పర్వతాలు, 2. కృష్ణా నది, 3. ఢిల్లీ, 4. దక్కన్ పీఠభూమి, 5. ఆగ్రా

